StudentBounty.com

# ఇంటర్మీడియట్ - రెండవ సంవత్సరం

## ద్వితీయభాష - భాగం 2

## తెలుగు - మాదిరి ప్రశ్న పత్రం

**(w.e.f. IPE March 2015)**

సమయం: 3 గం॥లు | మార్కులు: 100

**సూచన:** 1. ప్రశ్నపత్రం ప్రకారం వరుస క్రమంలో సమాధానాలు రాయాలి.

2. ఒక్క మార్కు ప్రశ్నల జవాబులను కేటాయించిన ప్రశ్న క్రింద వరుస క్రమంలో రాయాలి.

**I. క్రింది పద్యాలలో ఒకపద్యానికి ప్రతిపదార్థ తాత్పర్యాలను రాయండి.** **1 × 8 = 8**

1. ప్రారంభించిన వేద పాఠమునకు బ్రత్యూహమౌనంచునో
యేరా తమ్ముడ! నిన్ను జూడ జనుదే వెన్నాళ్ళనోయుండి చ
క్షూరాజీవయుగంబు వాచె నినుగన్గో కున్కి మీ బావయున్
నీ రాకల్ మది గోరు చంద్రు పొడుపున్ నీరాకరంబుంబలెన్.

2. శివ లింగార్చన మెందువోయెదుం దపస్విత్వమ్ము నెందేనుప
ద్రవముం బొందదులే యొకింతవడిలో ధ్యానాను సంధానముల్
వ్యవధానం బొకయింత సైంచవొకొ బాహా విక్రమ శ్రీమహో
త్సవముం జూపుదుగాక నా యెదుర నాశ్చర్యంబవార్యంబుగన్.

**II. క్రింది వానిలో <u>ఒకప్రశ్నకు</u> 20 పంక్తులలో సమాధానం రాయండి.** **1×6 = 6**

1. అర్జునుడు కిరాతునితో పలికిన పలుకులు
2. "ఆకాంక్ష" ఖండిక ద్వారా కవి జాతికి ఏమని ప్రబోధమిచ్చాడు?

**III క్రింది వానిలో <u>ఒకప్రశ్నకు</u> 20 పంక్తులలో సమాధానం రాయండి.** **1×6 = 6**

1. గోలకొండ పట్టణ నిర్మాణం – విశిష్టతలను వివరించండి?
2. యజమాని తనను నిర్లక్ష్యం చేస్తున్న వైనాన్ని ఎద్దు ఏమని వివరించింది?

**IV క్రింది వానిలో <u>రెండు ప్రశ్నలకు</u> 15 పంక్తులలో సమాధానం రాయండి.** **2×4 = 8**

1. 'పై పంట' నాటికలోని రైతు ఆర్థిక పరిస్థితులను తెలపండి.
2. ఎక్కడి గొంగళి అక్కడనే నాటికలో అవినీతి తీరును రచయిత ఎలా చిత్రించారు?
3. కొమరయ్య పాత్ర స్వభావం ఏమిటి?
4. 'కనువిప్పు' నాటిక సారాంశం రాయండి.

**V. క్రింది వానిలో <u>రెండింటికి</u> సందర్భ సహిత వ్యాఖ్యాలు రాయండి.** **2 × 3 = 6**

1. కులధ్వంసంబు నీకర్హంబే?
2. నను మెచ్చించెదవే నపుడు నిన్ను సేబాసందున్.
3. కొలువు కుదిరి యెన్నాళ్ళయిందో?
4. రాత్రికి వచ్చిన చుట్టంలా తిష్టవేస్తుంది తీరిగ్గా.

StudentBounty.com

**VI. క్రింది వానిలో <u>రెండింటికి</u> సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2**

1. వెరీగుడ్, నిజాయితీ అంటే అట్లా వుండాలి.
2. పరువుపోతుంది, పరపతీపోతుంది.
3. అంతా చెప్పనిచ్చి సీతకు రాముడేం కావాలంటే?
4. చిలుకా గోరింకోలె హాయిగా వుండొచ్చు.

**VII. క్రింది వానిలో <u>రెండింటికి</u> సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

**2 × 2 = 4**

1. నిగమశర్మ స్వభావం.
2. పల్లెటూరి జీతగాడి వేషధారణ
3. కృష్ణుడు అమరావతికి ఎందుకు వెళ్ళాడు?
4. పసివాడిపై కురిసే వర్ష స్వభావాన్ని తెల్పండి.

**VIII. క్రింది వానిలో <u>రెండింటికి</u> సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.**

**2×2 = 4**

1. గోదావరి నదిని గూర్చి బాపిరాజు చేసిన వర్ణన ఎటువంటిది?
2. ఉదుంపట్టు పదబంధాన్ని వివరించండి.
3. చార్లీచాప్లిన్ నటనారంగ ప్రవేశం ఎలా జరిగింది?
4. కుటుంబాల్లో స్త్రీలపై అణచివేత ఎలా ఉండేది?

**IX. క్రింది ప్రశ్నలన్నింటికి <u>ఒక వాక్యంలో</u> సమాధానం రాయండి.** 6 × 1 = 6

1. 'పాండురంగ మహాత్మ్యం' అంకితం పొందిందెవరు?
2. ఇంద్రుని భార్య పేరు ఏమిటి?
3. ఫ్రీవర్స్ ఫ్రంట్‌ను ఎవరు స్థాపించారు?
4. శ్రీనాథుడు రచించిన రెండు గ్రంథాల పేర్లు తెలపండి?
5. పాలా వేంకట సుబ్బయ్య కవిత్వ గురువు ఎవరు?
6. బాలకార్మికుని జీవితాన్ని కవి ఏమని పేర్కొన్నాడు?

**X. క్రింది ప్రశ్నలన్నింటికి <u>ఒక వాక్యంలో</u> సమాధానం రాయండి.** 6 × 1 = 6

1. 'నగీనా బాగ్' అనగా ఏమిటి?
2. బ్రహ్మదేవునికి మొదట ఎన్ని తలలుండేవి?
3. ఆచారాలు–సంస్కరణలు వ్యాసరచయిత ఎవరు?
4. హిట్లర్ చర్యలను నిరసిస్తూ చార్లీచాప్లిన్ తీసిన సినిమా ఏది?
5. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించిన గోపీచంద్ రాసిన నవల ఏది?
6. 'లేపాక్షి బసవయ్య లేచిరావయ్యా' అని పిలిచిన కవి ఎవరు?

StudentBounty.com

**XI. క్రింది వానిలో <u>ఒకదానికి</u> లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.**

1. ఉత్పలమాల 2. తేటగీతి 3. మత్తేభం

**XII క్రింది <u>ప్రశ్నన్నింటికీ</u> ఒక్క వాక్యంలో సమధానాలు రాయండి.** **6 × 1 =**

1. చంపకమాల గణాలు ఏవి?
2. శార్దూల పద్యంలో ఎన్నో అక్షరానికి యతి స్థానం ఉంటుంది?
3. కంద పద్యంలో బేసి స్థానంలో ఏ గణం ఉండకూడదు?
4. సీస పద్యానికి అనుబంధంగా ఏ పద్యాలు రాయాలి?
5. ప్రాస నియమం అంటే ఏమిటి?

**XIII. క్రింది వానిలో <u>ఒకదానికి</u> లక్షణాలు తెలిపి ఉదాహరణతో సమన్వయించండి.** 1 × 6 = 6

1. స్వభావోక్తి 2. వృత్త్యనుప్రాస 3. అతిశయోక్తి

**XIV క్రింది <u>ప్రశ్నలన్నింటికీ</u> ఒక్క వాక్యంలో సమధానాలు రాయండి.**

1. ఉపమేయం అంటే ఏమిటి? **6 × 1 = 6**
2. 'కమలాక్షు నర్చించు కరములు కరములు' – ఈ పద్యపాదంలోని అలంకారం ఏది?
3. 'వలె, పోలె, అట్లు' – ఈ పదాలను ఏమని పిలుస్తారు?
4. అంత్యానుప్రాసకు ఒక ఉదాహరణ రాయండి.
5. ఉపమేయ, ఉపమానాలకు అభేదం చెప్పే అలంకారం ఏది?
6. అర్థాలంకారం అంటే ఏమిటి?

**XV. క్రింది పేర్కొన్న పదాల ఆధారంగా చేసుకుని విద్యార్థి వైద్యునితో సంభాషణను రాయండి** 6 × 1 = 6

(కబడ్డీ ఆట – దెబ్బ తగలడం – నొప్పి – ఫస్ట్ ఎయిడ్ – మందులు – కాపడం పెట్టడం – పథ్యం)

**XVI. క్రింది ప్రశ్నలకు <u>ఒక్క వాక్యంలో</u> సమాధానాలు రాయండి.** **5 × 1 = 5**

**(అ)** 1. సర్వనామం అంటే ఏమిటి?
2. విశేషణానికి ఒక ఉదాహరణ రాయండి
3. 'అశోకుడు గొప్ప చక్రవర్తి' – ఇందులో నామవాచకం ఏది?
4. 'శ్రీను గ్రంథాలయానికి వెళ్ళాడు' – ఈ వాక్యంలో క్రియాపదం ఏది?

**(ఆ) క్రింది ప్రశ్నలకు <u>ఒక్క వాక్యంలో</u> జవాబులు రాయండి.**

1. వాక్య దోషాలు ఎన్ని రకాలు? **5 × 1 = 5**
2. 'కృష్ణ దేవరాయలు ఆధునిక కవి' – వాక్యంలో దోషాన్ని ఏమంటారు?
3. 'సీత అడవికి వెళ్ళాడు' – ఈ వాక్యంలోని దోషాన్ని సవరించి తిరిగి రాయండి.
4. వర్ణ వ్యత్యయానికి ఒక ఉదాహరణ ఇవ్వండి.
5. విద్యార్థి – విధ్యార్థి – ఈ రెండు పదాలలో దోషమున్న పదం ఏది?

* * *